స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 104 | మంగళవారం, 1 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 104 | TUESDAY, SEPTEMBER 1, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |




ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై 2

# కేసీఆర్‌తో నాకు పోలికా?

## నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది..

- రూ.8.11 లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిన కేసీఆర్
- అసెంబ్లీకి రాని కేసీఆర్.. బంధువులు చనిపోతే వెళ్తారు.. మనవడు గాయపడితే పరామర్శిసారు..
- వెయ్యి రోజుల్లో రూ.1.24 కోట్ల జీతం తీసుకుంటూ ఒక్కరోజూ ప్రజల మధ్యకు రారు
- నేను వెయ్యి రోజుల్లో ఒక్కరోజూ సెలవు తీసుకోలేదు..
- నాకు ఆయనతో పోలికేంటి?
- అందుకే కేసీఆర్ రాజీనామా కోరుతూ.. 6న ఇందిరా పార్కు వద్ద నిరసన
- 7 నుంచి అసెంబ్లీలో బీఆర్ఎస్ బాగోతాన్ని బయటపెడతాం
- అంబర్‌పేటలో పదెకరాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- హైదరాబాద్ మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- అంబర్‌పేటలో భారీ బహిరంగ సభ
- బీఆర్ఎస్‌పై సీఎం తీవ్ర విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. మిగతా 2లో..







# కరవు సీమపై కృష్ణమ్మ పరుగులు

- 30 ఏళ్ల కల సాకారం.. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం
- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు.. 4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి.. మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

మార్కాపురం, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):

మడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల విదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు. మిగతా 2లో..



## ప్రతిష్టాత్మకంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

- గ్లోబల్ సమ్మిట్ కు పకడ్బందీగా ఏర్పాట్లు
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
- సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ '2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సవిక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ? పరిశ్రమల శాఖ మంత్రి మిగతా 2లో..

## కృష్ణా జలాలు దోచుకెళ్తుంటే ఇంకెప్పుడు మేల్కొంటారు?

- నీటి కేటాయింపుల్లేవ్.. వరద జలాలు లేవు..
- అయినా.. 'వెలిగొండ' ద్వారా ఏపీ బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తున్నా ఛోద్యం
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు



2 లో..






# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

- సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో కూడిన పాస్‌బుక్కులు పంపిణీ
- రెవెన్యూ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మహబూబాబాద్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ'సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ'సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 104 | మంగళవారం 1 సెప్టెంబర్, 2026

# ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై

- రిటైర్మెంట్ ప్రకటించిన సాకర్ దిగ్గజం మెస్సి
- అభిమానులకు షాకిస్తూ ఇన్‌స్టాలో ఎమోషనల్ పోస్టు

**అర్జెంటీనా:** అంతర్జాతీయ కెరీర్‌కు అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సి రిటైర్మెంట్ ప్రకటించాడు. తన కెరీర్‌లో సహకరించిన ఫుట్‌బాల్ క్లబ్స్, అభిమానులకు మెస్సి థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషనల్‌గా సుదీర్ఘ పోస్టు షేర్ చేశాడు. ''ఇది బాధాకరమైన నిర్ణయం. ఈ నిర్ణయం నన్ను ఎప్పటికీ లోలోపల బాధిస్తునే ఉంటుంది. కానీ, రిటైర్మెంట్ ఇచ్చేందుకు ఇదే సరైన సమయమని నేను అనుకుంటున్నాను. నా కెరీర్‌లో ఆడిన జట్లన్నింటికీ నా సర్వస్వాన్ని ఇచ్చాను. అర్జెంటీనా వాసులను ఫుట్‌బాల్ ద్వారా గర్వపడేలా చేసేందుకు పోరాడాను. ఈ జెర్సీ కోసం సర్వస్వాన్ని ఇచ్చాను. ఇక ఇప్పుడు ముగింపు దశకు చేరుకున్నాడు. ఇప్పు పెద్దగా ఏమీ మిగల్లేదు. జాతీయ జట్టుతో ఉండడాన్ని నేను ఎల్లప్పుడూ ఆస్వాదించాను. ఆ జట్టును ప్రేమిస్తున్నాను. ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను'' అని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా మీరు చూపిన ఈ ప్రేమకు ధన్యవాదాలు. స్టేడియం లోపల నుంచి మీ గొంతులను వినలేకపోవడం నాకు చాలా బాధగా ఉంటుంది. ఇప్పుడు నేను మీలో ఒకడిగా మారిపోతాను. మంచి చెడు సమయాల్లో, ముఖ్యంగా కష్ట సమయాల్లో, బయటి నుంచి జాతీయ జట్టుకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాను. ఈ ప్రయాణంలో ఎల్లప్పుడూ నా పక్కనే ఉండి, నన్ను నడిపించినందుకు నా కుటుంబానికి ధన్యవాదాలు. ఈ ప్రయాణాన్ని పంచుకునే అవకాశం లభించిన ప్రతి కోచ్, సహచర ఆటగాడికి ధన్యవాదాలు. ఈ కెరీర్‌లో నేను గడిపిన మరపురాని జ్ఞాపకాలను, క్షణాలను నా హృదయంలో పదిలపంగా ఉంచుకుంటాను. కాగా, అతడు చివరిసారిగా ఫిఫా వరల్డ్కప్‌లో అర్జెంటీనా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో మెస్సి 8 గోల్స్తో రాణించాడు. కానీ, అతడి జట్టు ఫైనల్‌లో స్పెయిన్‌పై ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది. సుదీర్ఘ కెరీర్‌లో మెస్సి 207 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో 127 గోల్స్ చేశాడు. కాగా, గతంలోనూ మెస్సి 2016లో రిటైర్మెంట్ ప్రకటించాడు. కానీ ఆ తర్వాత రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మళ్లీ వచ్చాడు.

## శ్రీధర్ బాబుతో జర్మన్ ప్రతినిధి బృందం భేటీ

- సెమీ కండక్టర్ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో జర్మన్‌కు చెందిన జీఐబీఏ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. సెవి కండక్టర్ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జీఐబీఏ ప్రతినిధులను మంత్రి కోరారు. తెలంగాణను సెమీ కండక్టర్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. 'తెలంగాణ? జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జర్మనీ, యరప్ మార్కెట్లకు తెలంగాణ ఎగుమతులు సులభంగా చేరేలా ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి చెప్పారు. జర్మనీ టెక్నాలజీని తెలంగాణ టాలెంట్‌తో అనుసంధానిస్తామని వెల్లడించారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?2026'పై జర్మనీ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?2026 నిర్వహిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి చర్యలు

మహబూబ్‌నగర్‌లో ఆధునీకరణ పనులు పరిశీలించిన కిషన్ రెడ్డి

**మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వే స్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌ను రైల్వేహాబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తావించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. కానీ నేడు మోదీ హయాంలో పరిస్థితి మారిందని తెలిపారు.

# కేసీఆర్‌తో నాకు పోలికా?

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మదు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆరఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న వి ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు. కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

### కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని ఆందోళనకు పిలుపు

కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24లక్షల 40వేల రూపాయలు జీతం తీసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బు'లలెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సీఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో విరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.' అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు. ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో మళ్లీ కులగణన చేసేందుకు ఈ దేశంలో ఏ నాయకుడు ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరిందన్నారు.

## భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్ర భుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరి ష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. 'రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమా నులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతు లకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు. నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని మారుమల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు. ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని గుర్తు చేస్తూ.. బీఆరఎస్ పాలనలో ప్రజలకు అందుబాటులో లేని గత రెవెన్యూ మంత్రులు ఇప్పుడు భూ సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి దశాబ్దాలుగా ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని బీఆరఎస్‌కు ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఏం చేశామో చెప్పుకునే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రతిపక్ష నాయకులు చెప్పించుకునే పరిస్థితుల్లో ఈ ప్రజాప్రభుత్వం లేదని అన్నారు. అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై మంత్రి పొంగులేటి సవిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారుల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు తమ తీరు మార్చుకోవాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు. 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సవిక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు కాకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్కరణలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# కరవు సీమకు కృష్ణమ్మ

(మొదటి పేజీ తరువాయి)

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం మాట్లాడుతూ.. "ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్నకేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం.. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం. ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర." అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.





### సంప్రదాయ పంచెకట్టుతో ఉల్లాసంగా..

తెలుగు సంప్రదాయ పంచె కట్టుతో వెలిగొండ సొరంగాల ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చారు. కృష్ణా జలాలు పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పై చల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకూ, ప్రజలకూ ముఖ్యమంత్రి అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యుల్ని ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగాలు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు

## ప్రతిష్టాత్మకంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సవిక్షించి, అవసరమైన నిర్ణ యాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రో జువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మ ధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారు లను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, విడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అ ప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరి తగతిన ఏర్పాటు చేసి, వారితో సమావేశాలు నిర్వహించి సమ్మి ట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో క్రటన్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వ హించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వివిధ రంగాల్లో అభివృద్ధి అవకాశాలను ప్రచారంలో ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధి కారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొందించి తనకు అందజేయాలని ఎ'లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమిటీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశా లు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపర చాలని సూచించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపంచానికి పరిచయం చేసేలా ఇన్వెస్ట్ తెలం గాణ గ్లోబల్ సమ్మిట్?2026ను నిర్వహించాలని, ఇందుకో సం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వ యంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎ'లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫ్యూచర్ సిటి సిఎండి శశాంక, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ ఉన్నారు.

## కృష్ణా జలాలు దోచుకెళ్తుంటే ఇంకెప్పుడు మేల్కొంటారు?

**హైదరాబాద్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):**

కృష్ణా జలాలను ఏపి తరలించుకు పోతున్నా ఇంకెప్పుడు మేల్కొంటారని మాజీ మంత్రి, బీఆరఎస్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నె'టటెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపో తుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కు డి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమరు, నల్లగొండ సహా తెలంగాణ రైతు లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలం గాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆరఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలం గాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషి స్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. కేఆరఎంబీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆరఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అని హరీశ్ రావు అన్నారు.

## కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో'ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కేక్‌లో ఆ విటింగ్ జరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పెజెష్కియాన్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ హోర్ముజ్ జలసంధి అంశంలో చర్చ జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. పెజెష్కియాన్, మోదీ మధ్య జరిగిన భేటీ గురించి భారత్‌లో ఇరాన్ ఎంబసీ తన సోషల్ విడియాలో పోస్టు చేసింది. అయితే అమెరికాకు వ్యతిరేకంగా శక్తులను ఏకీకరించేందుకు పెజెష్కియాన్ ఎస్‌సీవో విటింగ్‌లో పాల్గొంటున్నారు.



# రంగారెడ్డి

# రాజేంద్రనగర్ మండలంలో ప్రభుత్వ అల్పాహార కార్యక్రమం ప్రారంభం

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండలం గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 8 గంటలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి కె. శంకర్ రాథోడ్ తెలిపారు. మండలంలోని 24 ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి విడతగా అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, పాఠశాలలకు విద్యార్థుల హాజరును పెంచడం, విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధికి తోడ్పడడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మొదటి విడతలో కార్యక్రమం ప్రారంభమయ్యే పాఠశాలలు : ఎంపీయూపీఎస్ సులేమాన్ నగర్--1 ఎంపీపీఎస్ చింతల్‌మెట్,ఎంపీపీఎస్ సులేమాన్ నగర్--2, ఎంపీపీఎస్ ఎన్టీఆర్ నగర్ (ఉర్దూ మాధ్యమం), జెడ్పీహెచ్ఎస్ ఎన్టీఆర్ నగర్ (ఉర్దూ మాధ్యమం), ఎంపీపీఎస్ మదీనా మసీదు, ఎంపీపీఎస్ మహమ్మద్ నగర్, ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల హసన్ నగర్--6, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హసన్ నగర్--3, ఎంపీపీఎస్ బాబుల్ రెడ్డి నగర్, ఎంపీపీఎస్ దుర్గా నగర్, ఎంపీ పీఎస్ లక్ష్మీగూడ, ఎంపీపీఎస్ వంబే కాలనీ ఎంపీపీఎస్ పద్మశాలీపురం, జెడ్పీహెచ్ఎస్ పద్మశాలీ పురం, ఎంపీపీఎస్ మధుబన్ కాలనీ, ఎంపీపీఎస్ హనుమాన్ నగర్, ఎంపీపీఎస్ ప్రేమావతిపేట్, జెడ్పీహెచ్ఎస్ గణేష్ నగర్, ఎంపీపీఎస్ గణేష్ నగర్ ఎంపీపీఎస్ నేతాజీ నగర్, ఎంపీపీఎస్ శ్రీరామ్ నగర్, ఎంపీయూపీఎస్ గగన్‌పహాడ్, ఎంపీపీఎస్ బుద్వేల్ రైల్వే స్టేషన్, మొదటి విడతలో ఎంపిక చేసిన పాఠశాలల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి కె. శంకర్ రాథోడ్ తెలిపారు.



## లక్ష్మీగూడ ఆర్‌జీకేలో డ్రైనేజీ సమస్యకు చెక్

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో స్పందించిన అధికారులు**

**- పది రోజుల సమస్యకు సోమవారం పరిష్కారం**

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**

రాజీవ్ గృహకల్ప ఫేజ్--1లో గత పది రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజీ సమస్యకు సోమవారం పరిష్కారం లభించింది. స్థానికుల సమస్యను కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చొరవతో వాటర్ వర్క్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో ఆర్‌జీకే బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు, అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీకే బస్తీ వాసులు తిరుపతి గౌడ్, శీను నాయక్, సైదుల్లా, రవీందర్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించిన బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

**సికింద్రాబాద్, ఆగస్టు 31(వార్త వేదిక సూర్య)**



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ 2026 రెండో దశలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్, బిఎల్ఓం అఖిలతో కలిసి స్థానిక ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల అవగాహన, ధృవీకరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నివాసుల ఇంటి ఇంటికి 3ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అవసరమైన నోటీసు ఫారాలను అందజేశారు. ఓటర్ల వివరాల ధృవీకరణ కోసం సమర్పించాల్సిన పత్రాలు, వాటిని నిర్ణీత గడువులోగా అందజేయాల్సిన విధానం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు ఎలక్టోరల్ రోల్‌లో ఖచ్చితంగా నమోదయ్యేలా అవసరమైన పత్రాలను సమయానికి సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, ఓటర్లందరూ ఈ ఎన్నికల పునర్విమర్శ ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రత, సమానత్వంను కాపాడుతూ, ప్రతి అర్హమైన పౌరుడికి ఎస్ఐఆర్ ధృవీకరణ ప్రక్రియ సులభంగా, అందుబాటులో ఉండేలా తమ వంతు కృషి కొనసాగిస్తామని మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు.

## ఓటు హక్కు పరిరక్షణకు ఓటర్ల వివరాల పరిశీలన కీలకం

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

**సికింద్రాబాద్ ఆగస్టు 31(వార్త వేదిక సూర్య)**



ఓటు హక్కు పరిరక్షణకు ఓటర్ల వివరాల పరిశీలన కీలకమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ వెరిఫికేషన్ హియరింగ్ కార్యక్రమంలో సంబంధిత బిఎల్ఓ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ఓటర్లందరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, వెరిఫికేషన్‌కు అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఓటర్ల జాబితాలో వివరాలు సరిగ్గా ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**




శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని సర్వే నంబర్ 352లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె. చక్రధర్ రెడ్డి అధికారులను కోరారు. సుమారు రూ. 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సర్వే నంబర్ 352లో సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు చక్రధర్ రెడ్డి తెలిపారు. ఈ భూములను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమి విస్తీర్ణం, హద్దులను నిర్ధారించి రక్షణ చర్యలు చేపట్టాలని గత ఏడాది అక్టోబర్‌లో, అలాగే సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని పక్కా నిర్మాణాలు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు కబ్జా ప్రాంతాలను సందర్శించి హెచ్చరికలు జారీ చేయడం, అనంతరం చర్యలు తీసుకోకుండా వెనక్కి తగ్గడం పరిపాటిగా మారిందని విమర్శించారు.కొంతమంది రాజకీయ నాయకుల పలుకుబడి కారణంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయని చక్రధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహ రించాలని కోరారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి, ఆక్రమణలకు గురైన భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి అధికారులు వెనుకాడకూడదన్నారు. ప్రభుత్వ భూముల వివరాలు, హద్దులపై స్పష్టత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని చక్రధర్ రెడ్డి కోరారు.

# హాల్ మార్క్ ట్రెజర్‌లో అంగరంగ వైభవంగా శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ






**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**

శ్రీనాథ్ స్వామి వారి దివ్య మార్గదర్శకత్వంలో, హాల్ మార్క్ బిల్డర్స్ ఆధ్వర్యంలో నిర్మితమైన ప్రతిష్టాత్మక హాల్ మార్క్ ట్రెజర్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. భరద్వాజ ప్రవర్తక, శివాచార్య శిఖామణి, వేదాచార్య గురుకుల జ్ఞాన భాస్కర, వీరశైవ గురుకుల సంస్థాపకులు చేముగంటి బ్రహ్మేంద్రార్చి పరమపూజ్య లింగపూజ్య బ్రహ్మ శ్రీశ్రీశ్రీ 108 చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల దివ్య ఆశీస్సులతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. హాల్ మార్క్ బిల్డర్స్ అధినేతలు శివ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ పుణ్యకార్యం ద్వారా హాల్ మార్క్ ట్రెజర్‌లో నివసించే ప్రతి కుటుంబానికి సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని, విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

ఈ మహోత్సవంలో హాల్ మార్క్ ట్రెజర్ విభాగాధిపతులు, ఇంజనీర్లు, సిబ్బంది, నివాసితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులందరికీ ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. హాల్ మార్క్ బిల్డర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల హాల్ మార్క్ ట్రెజర్ నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజేంద్రనగర్‌లో వ్యక్తి అదృశ్యం

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు సమాచారం. చెల్లి అజయ్ దేవ్, తండ్రి పేరు మరియదాస్, వయస్సు 32 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. బండ్లగూడ జాగీర్, గండిపేట, రంగారెడ్డి జిల్లా పరిధిలోని సంధ్యానగర్ కాలనీ, రోడ్ నంబర్ 3లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అజయ్ దేవ్ ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు సమీపంలోని రాజేంద్రనగర్ పోలీసులను లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు.

## నోటీసులు అందుకున్న ఓటర్లకు బీఎల్‌ఓల విచారణ -- ధ్రువపత్రాల పరిశీలన

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండో దశ అవగాహన కార్యక్రమాన్ని హైదర్‌గూడ వార్డు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు అధికారులు, బీఎల్‌ఓలు విచారణ నిర్వహించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు సూచించిన 11 రకాల ధ్రువపత్రాల్లో ఏదైనా ఒక ధ్రువపత్రాన్ని సమర్పిస్తే, అధికారులు వాటిని పరిశీలించి స్కాన్ చేసి ఓటర్ యాప్‌లో నమోదు చేయడంతో పాటు ఆమోదం ద్వారా ఓటు వివరాలను ధ్రువీ కరిస్తున్నట్లుతెలిపారు.కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాధ విజయ్‌కుమార్, రాష్ట్ర యువమోర్చా నాయకులు కుక్కునూరి కిరణ్‌చారి, హైదర్‌గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సులిగె మహేందర్, కాడెం శివకుమార్, అధికారులు జగదీశ్, బీఎల్‌ఓలు వంశీ, మహేందర్, రాణి, బత్తుల శోభన్, నిషిత, సాయి ప్రభుగౌడ్, సురేష్, వినయ్, లక్ష్మి, మౌనిక, అనురాధతో పాటు హైదర్‌గూడ ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో 'ఆ క్రిష్ ఫర్నిచర్స్ అండ్ ఇంటీరియర్స్' ప్రారంభం

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆ క్రిష్ ఫర్నిచర్స్ అండ్ ఇంటీరియర్స్' దుకాణం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. మధుమిత, శ్రవణ్ గౌడ్, రిషిత, అక్షయ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆర్. గణేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా గణేష్ గుప్తా మాట్లాడుతూ శంషాబాద్ ప్రజలకు అవసరమైన ఫర్నిచర్, ఇంటీరియర్స్ దుకాణం అందుబాటులోకి రావడం అభినందనీ యమన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని దుకాణాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో వివిధ రకాల వస్తువులు లభించేలా దుకాణాన్ని తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు.గతంలో ఫర్నిచర్, ఇంటీరియర్ వస్తువుల కొనుగోలు కోసం హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం శంషాబాద్ ప్రాంతం రోజురోజుకూ అభివృద్ధి చెందుతూ అన్ని సౌకర్యాలకు నిలయంగా మారుతోందని గణేష్ గుప్తా పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ దుకాణం అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు జబర్దస్త్ కళాకారులు పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నాయకులు కవితా ప్రసాద్, మెరుగు సురేష్ కుమార్, కన్నయ్య తదితరులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కల నెరవేర్చాలి




**- ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి**

**- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా**

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య ) :**

ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం పార్టీ పిలుపులో భాగంగా మండల కమిటీ సభ్యుడు ఎన్. జంగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధర్నాకు ముఖ్యఅతిథిగా సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు జాజాల రుద్రకుమార్ హాజరై ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలో భారీగా ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటిని భూకబ్జాల నుంచి కాపాడుతూ ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్, శిఖం భూము లను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇళ్లులేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పేద, మధ్యతరగతి ప్రజలకు హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం మాత్రమే కాకుండా తక్కువ ధరకు 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను, కార్మికుల శ్రమదోపిడీకి దారితీసే నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ సవరణ చట్టం--2025ను కూడా రద్దు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకుంటూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని రుద్రకుమార్ విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిత్యావసర ధరలు పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకుని ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చుక్క మోహన్, బచ్చలకూర స్వామి, బి. వెంకటయ్యతో పాటు పార్టీ నాయకులు యాదయ్య, బిక్షపతి, రెడ్యానాయక్, అంజయ్య, రంగస్వామి, దుర్గాప్రసాద్, అశోక్, ఇమ్రాన్, యేసు, చంద్రయ్య, నరసింహ, నరేష్, సురేష్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 104
మంగళవారం
01 సెప్టెంబర్ 2026




## బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్

రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :

నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని, ప్రశ్నించే గొంతులను అణచి వేయడం సరికాదని అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూనే మరోవైపు బీజేపీ కార్యాలయాలపై దాడులకు పాల్పడేలా కార్యకర్తలను ప్రోత్స హిస్తోందని వారు ఆరోపించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్‌ను గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని విమర్శించారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులను నిర్బంధించినంత మాత్రాన పార్టీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. దాడులు చేసినా ఎదు ర్కొంటామని, నిర్బంధించినా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను అణచి వేయాలని చూస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## కూకట్‌పల్లిలో కెపిహెచ్బి ఐరిస్ బిల్డింగ్ లో ఘనంగా "షీ డిజైనర్ స్టూడియో గ్రాండ్ ప్రారంభం

### మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందిస్తుంది

### కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య) :



మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందించే "షీ డిజైనర్ స్టూడియో" గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సోమవారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, ప్రత్యేక అతిథి బండి లకుమ దేవి ముఖ్య అతిథులుగా హాజరై షీ డిజైనర్ స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మహిళలకు నూతన ఫ్యాషన్‌కు అనుగుణంగా నాణ్యమైన డిజైనర్ దుస్తులు, వస్త్రాలు అందించేందుకు షీ డిజైనర్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బాబు, గాదే శివ చౌదరి, రామారావు, రమణ, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య) :



శేర్లింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈ సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఖలీమ్, రాహుఫ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సుపై అత్యాచారం.. గొంతు నులిమి హత్య



## 30 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడు అరెస్ట్

రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :

తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న 21 ఏళ్ల నర్సుపై అత్యాచారం చేసి హత్య చేసిన దారుణ ఘటన కేసును పహాడీషరీఫ్ పోలీసులు, శంషాబాద్ జోనల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు 30 గంటల్లోనే ఛేదించారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో బిహార్‌కు చెందిన ఎండీ సనావుల్లా (34)ను అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. బెగుసరాయ్ జిల్లాకు చెందిన సనావుల్లా 2023లో హైదరాబాద్‌కు వచ్చి తుక్కుగూడలోని శ్రీ భాగ్యలక్ష్మి బైక్ మెకానిక్ షాపులో పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. సుమారు నెల రోజులుగా తన దుకాణం వెనుక ఉన్న కిటికీ నుంచి బాధితురాలిని గమనిస్తూ, ఆమె కదలికలను పరిశీలించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఆగస్టు 28న అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో కిటికీ ద్వారా నర్సు గదిలోకి ప్రవేశించిన నిందితుడు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించి నిందితుడి వేలిని కొరకడంతో పాటు గొంతు, ఛాతీపై గోళ్లతో గాయాలు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన నిందితుడు ఆమెను గొంతు నులిమి హతమార్చిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.ఆగస్టు 29న ఉదయం బాధితురాలు గది నుంచి బయటకు రాకపోవడంతో ఆమె స్నేహితురాలు కిటికీ ద్వారా గదిలోకి వెళ్లి చూడగా రక్త గాయాలతో మృతి చెంది కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతడి నుంచి శామ్సంగ్ మొబైల్ ఫోన్, దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, ఆర్జీఐఏ ఏసీపీ వి.శ్రీకాంత్ గౌడ్ ఆదేశాలతో పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణరెడ్డి, సిబ్బంది, శంషాబాద్ టాస్క్‌ఫోర్స్ బృందం సమన్వయంతో కేసును ఛేదించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని డీసీపీ రాజేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# నాంపల్లి బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

### అభివృద్ధి చేతకాకే బీజేపీ కార్యాలయంపై దాడులు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :

నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన బీజేపీ నిలుస్తోందని, పార్టీకి పెరు గుతున్న ప్రజా మద్దతును చూసి ఓర్వలేకనే ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శిం చారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులకు ఎలాంటి స్థానం లేదని, రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక భౌతిక దాడులకు పాల్పడ టం కాంగ్రెస్ నాయకుల అసహనానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను బెదిరిం పులకు గురిచేసినా తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. తెలంగాణలో శాంతియుత రాజకీయ వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీని రాజకీయంగా ఎదుర్కోవాలంటే ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎదుర్కోవాలని, దాడులు, బెదిరింపులతో పార్టీని అణచివేయడం ఎవరి తరం కాదని తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు."ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా.. దాడులతో బీజేపీని అణచివేయలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తు గడువును పొడిగించాలి

### -దీజీవీ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్



నాంపల్లి ఆగస్టు 31(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న నేపథ్యంలో, దరఖాస్తుల చివరి తేదీ ఆగస్టు 31, 2026గా నిర్ణయించడం జరిగింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తదితరులు అనేక కారణాల వల్ల ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు.ఈ విషయంపై దీజీవీ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ పెన్షన్ కోసం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అనేక గ్రామాల్లో ప్రజలకు దరఖాస్తు ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడంతో పాటు, అవసరమైన ధృవప త్రాలు అందుబాటులో లేకపోవడం,ఆన్లైన్ దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలు తదితర కార ణాలతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకో లేకపోయారని తెలిపారు.కేవలం గడువు ముగి సిందనే కారణంతో ఒక్క అర్హుడు కూడా సామా జిక భద్రతా పథకానికి దూరం కాకూడదని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. అందువల్ల ఆగస్టు 31తో ముగియనున్న కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును పొడిగించి, దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులందరికీ మరో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ఒక్క అర్హుడు కూడా పెన్షన్ కి దూరం కాకూడదు -గడువు పొడిగించాలి" అని నాంపల్లి సతీష్ స్పష్టం చేశారు.

# సీడీపీఓ దొడ్డి వెంకటమ్మ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు



దేవరకొండఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):-

నల్లగొండ జిల్లా దిండి మండలకు చెందిన దొడ్డి వెంకటమ్మ సి డిపిఓ గా పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం లోని వట్టశీ రవి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం సీడీపీఓగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన దొడ్డి వెంకటమ్మ ఆత్మీయ అభినందన, సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు పాల్గొని వారిని సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో బాధ్యతాయుతంగా పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, సంక్షేమ శాఖలో విధి నిర్వహణలో 43 సంవత్సరాలు అంకితభావంతో పనిచేసి ఎందరో మన్నలను పొంది విధులు నిర్వర్తించి ఐసిడిఎస్ మక్తల్ ప్రాజెక్ట్ అధికారి సి డి పి ఓ గా పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారుల సంక్షేమానికి సీడీపీఓగా ఆమె అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం దొడ్డి వెంకటమ్మ ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని, అంగన్వాడి టీచర్ నుండి అంచలంచలుగా పదోన్నతి పొంది సిడిపిఓ గా సోమవారం పదవీ విరమణ పొందుతున్న దొడ్డి వెంకటమ్మకీ అభినందన తెలియజేశారు ఉద్యోగరీత్యా పదవి విరమణ కానీ జీవితానికి కాదని శేష జీవితంలో సమాజ శ్రేయస్ కోసం తోడ్పట్నందిం చాలన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ



## రూ.20 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని తెనుగు బస్తీలో రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఈ పనులు కొనసాగుతున్నాయి. గతంలో కార్పొరేటర్ గా ఉన్న సమయంలో పాదయాత్ర చేసినప్పుడు స్థానికుల విజ్ఞప్తి మేరకు రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని, అదే సమయంలో డ్రైనేజీ వ్యవస్థను కూడా నూతన పైప్ లైన్ వేయాలని స్థానికులు కోరడంతో ప్రతిపాదనలు తీసుకుని పనులు ప్రారంభించడం జరిగిందని సతీష్ గౌడ్ తెలిపారు. జలమండలి మేనేజర్ హిమజ, స్థానికులతో కలిసి జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి, పనులు త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, శ్యామ్ గౌడ్, కంచి కమల్ యాదవ్, సూపర్వైజర్ సాయి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, ఆగస్టు 31(వార్త వేదిక సూర్య)



ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నామని మోండా మార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లి మల్టీపర్పస్ హాల్‌లో నిర్వహిస్తున్న హియరింగ్స్, జారీ చేసిన నోటీసుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. సంబంధిత బిఎల్ఓ తో కలిసి హాజరై ఓటర్ల వివరాల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైన పత్రాలను స్వీకరిస్తున్న తీరును గమనించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హియరింగ్, వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఓటరు తమ పేర్లు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవడంతో పాటు, వెరిఫికేషన్‌కు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు ఈ ప్రక్రియలో సహకరించి తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్త, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య

నాంపల్లి ఆగస్టు 31(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా మేస్త్రిర్లు అడ్డ కూలీలు లేబర్ కార్డు చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు . భావ నిర్మాణ కార్మికులు ఒకటవ తేదీ పనులు బందు చేసి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు ఒకటవ తారీకు ఎవరైనా సంఘానికి విరుద్ధంగా పనిచేస్తే జరిమానా కూడా విధించి అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు హెల్త్ కార్డులకు సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలని ఆన్లైన్లో రసీదు రిసిప్ట్ వచ్చిన చాలామందికి ఇంకా కార్డులు రాలేనని కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలియజేశారు తక్షణమే సంక్షేమ బోర్డులో ఉన్న నిధుల్ని కార్మిక రంగానికి ఉపయోగపడే విధంగా లోన్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు 55 సంవత్సరాలు నిండిన కార్మికులకి ఫంక్షను వర్తింప చేయాలని రామ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కార్మికులందరికీ అర్హులైన వాళ్లకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

## తిరుమలగిరిలో ఎస్ఐఆర్ గ్రామసభ

నాంపల్లి, ఆగస్టు 31: (వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో పీఎస్ నంబర్ 301 పరిధిలో ఎస్ఐఆర్ (ా×=)పై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎమ్మార్వో (తహసీల్దార్) హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను గ్రామస్థులకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సందేహాలను స్వీకరించి వాటిపై అవసరమైన వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్

దేవరకొండ ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణంనికి చెందిన ఆర్ కె (పున్న రామకృష్ణ)అన్నగారి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమం దేవరకొండ పట్టణం పి పి ఆర్ కన్వెన్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ కృష్ణ కరాటి మాస్టర్ చిత్తనూరు శ్రీను గుండాల వెంకట్ యాదవ్, ప్రేమ్ కుమార్ పొట్ట విజయ్ అన్వర్ శ్రీనివాస్, సత్య నారాయణ, తొంగర్ ప్రతాప్, భాస్కర్, అంజి, తదితరులు పాల్గొన్నారు

## ధశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ):-



పీఏ పల్లి మండల పరిధిలోని భీమన పల్లి గ్రామానికి చెందిన బోడ్డుపల్లి కలచారి మామగారైన దాసోజు బ్రహ్మ చారి దశదిన కర్మ అనుముల మండలం ముక్కముల గ్రామంలో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మ చారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో అజ్మపురం ఉప సర్పంచ్ దీపిక ఆంజనేయులు, ప్రదీప్,నారాయణ్ దాస్ వెంకన్న,అనిల్,ఐతరాజు శంకర్,రవి పగిడిమర్రి, రాజేష్ హరి నాయక్, జైపాల్ నాయక్,ప్రవీణ్,కుబేర్ తదితరులు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు ప్రదానం

దేవరకొండ ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణం లోని ఎం కె ఆర్ క్రికెట్ మైదానంలో దేవరకొండ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ సందర్భంగా మొదటి బహుమతి గెలుపొందిన విజేతలకు 25,000/- వేల రూపాయల నగదు మరియు బహుమతి ని క్రీడాకారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు , క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత నాయకత్వ లక్షణాలను పెంపొందింస్థాయి అని అన్నారు . క్రికెట్ లోన్ ఆల్ రౌండ్ కాదు నిజ జీవితంలో కూడా యువత ఆల్ రౌండ్ లాగా ఎదగాలని అన్నారు. చదువులోనైనా, ఆటలోనైనా , ఉద్యోగం లోనైనా సాధన అవసరం అని అన్నారు . క్రీడాకారులు స్నేహపూర్వకమైన వాతావరణంలో ఉత్సాహంగా టోర్నమెంట్ లో పాల్గొని విజయంతం చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు అదే విధంగా ఇంత చక్కగా మరియు ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమం లో కేతావత్ హరిలాల్ నాయక్ ,వద్త్య బాలు నాయక్, నేనావత్ జైపాల్ నాయక్, సద్దాం , నేనావత్ నాగార్జున నాయక్ , నిర్వాహకులు అఖిల్ ,, పెద్ది రాజు , చంటి , వినయ్ , సాయిరాం , ముజ్జు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన..

### బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య )



సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 34 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

# రైతు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందచేస్తున్న దేవరకొండ సిపిఎం డివిజన్ కార్యదర్శి కంబాలపల్లి ఆనంద్



దేవరకొండ ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని పీఏ పల్లి మండల పరిధిలోని పావురాల గట్టు పుట్టంగండి గ్రామాల రైతులు పోడు సాగు చేసుకుంటున్నా రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ మండలంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు దాదాపు 1180 రైతులు పోడు భూముల అక్కుపత్రాలు పొందినప్పటికీ ప్రభుత్వం నుండి రైతు భరోసా వంటి పథకాలు వస్తున్న రెవెన్యూ రికార్డులు నమోదు కానందున పీఏ పల్లి పరిధిలో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాక పోవడం వల్ల ప్రైవేటు అప్పులు తెచ్చి పది సంవత్సరాలు ఆర్థికంగా ఇబ్బందులు పడవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు బ్యాంకు రుణాల కొరకు అనేక సంవత్సరాలుగా చేసినప్పటికీ పోరాట ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసి రెవెన్యూ రికార్డులు భూ భారతి పోర్టల్ నమోదు చేయడం జరిగింది అయినా బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడం జరిగింది లీడ్ బ్యాంకు మేనేజర్ నల్గొండ గారితో మాట్లాడి బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు వి.మోతిలాల్ రైతులు భగవాన్ హరియ చంద్రు రవి తదితరు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డ్ ఎంపికైన యేకుల సురేష్

దేవరకొండ ఆగస్ట్ 31 ( వార్త వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కి చెందిన సమాజ సేవకుడు, బహుజన నాయకులు, సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేకుల సురేష్ ప్రతిష్టాత్మక 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు'కు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం వేదికగా అకాడమీ జాతీయ కమిటీ యేకుల సురేష్‌కు అధికారిక ఎంపిక పత్రాన్ని మరియు పూలగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపింది. నల్గొండ జిల్లాకు చెందిన యేకుల సురేష్ ఎన్నో ఉన్నత విద్యలను అభ్యసించారు. గ్రాడ్యుయేషన్ తర్వాత న్యాయశాస్త్రంలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన యేకుల సురేష్, విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత పట్ల చైతన్య స్ఫూర్తితో పనిచేస్తూ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల భావజాల వ్యాప్తికి కృషి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ ద్వారా నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యేకుల సురేష్, అంబేద్కర్ బోధించిన "లక్ష్య సాధనకు విద్యే మూలం" అనే మార్గాన్ని నమ్మి ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, విధులపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సమతా సైనిక్ దళ్ వేదికగా, మరియు రాజ్యాంగ పరిరక్షణ నాయకులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. యేకుల సురేష్ అందిస్తున్న ఈ సేవా తత్పరతను పరిగణనలోకి తీసుకుని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆయనను ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించబోయే 'బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్' వేడుకలో ఈ అవార్డును అధికారికంగా ప్రధానం చేయనున్నారు. దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా మేధావులు, కవులు, రచయితలు మరియు ప్రతినిధులు హాజరయ్యే ఈ వైభవపేతమైన మహాసభలో యేకుల సురేష్‌ను ఘనంగా సత్కరించనున్నారు.యేకుల సురేష్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు సంఘాల నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన యాదయ్య, సబ్ ఇన్స్పెక్టర్, లియాఖత్ అలీ, ఏ.ఆర్.ఎస్.ఐ, వెంకటేశ్వర్లు రెడ్డి, మోహన్ రావు, హెడ్ కానిస్టేబుల్లను జిల్లా ఎస్పీ శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో సుమారు 36 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు అందించిన సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత అభినందనీయమని తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పదవీ విరమణ పొందిన సిబ్బంది అనుభవాలు, సేవలు పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## భూములను సర్వే చేసి పూర్తి సమాచారం సేకరించాలి



### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య )

భూభారతి, అసైన్డ్ భూములు, ఎస్ఐఆర్, రీ-సర్వే పనులపై అధికారులు ప్రతిరోజూ ప్రత్యేక దృష్టి సారించి జాగ్రత్తగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 22 ఏకు సంబంధించిన నిబంధనలను జాగ్రత్తగా అమలు చేయాలని కలెక్టర్ చెప్పారు. అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు, అటవీ భూములు, ప్రభుత్వ భూములు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్స్, గ్రామకంఠం భూములు, ఇనాం భూములు తదితర భూములను సర్వే చేసి పూర్తి సమాచారం సేకరించాలని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రీ-సర్వే పనులు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, భూముల వివరాల నమోదు, సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ స్థాయిలో నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలను గ్రామస్థాయిలో చదివి వినిపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 22ఎ -- మా భూమి మా హక్కు డిబేట్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య ):-

99టీవీ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 22ఎ "మా భూమి మా హక్కు" డిబేట్ షోలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు గారితో కలిసి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని 22ఎ భూముల సమస్యలు, భూ హక్కులు, రైతులు మరియు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు.ఈ సందర్భంగా భూమిపై హక్కు కలిగి ఉన్న ప్రజలకు న్యాయం జరగాలని, 22ఎ జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి బాధితులకు భూ హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ప్రజల భూ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ గ తెలిపారు.

## పింఛన్లకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య )



ఇకపై ప్రజావాణి దరఖాస్తుల తో పాటు, వివిధ పథకాల అమలుపై మండల ప్రత్యేక అధికారులతో ప్రతి సోమవారం లేదా మంగళవారం సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సమావేశం అనంతరం ఎంఎస్ ఓ లు మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో, మండలాధికారులు, మున్సిపల్ కమిషనర్ తదితరులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వారాంతంలోగా నివేదిక సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లా,మండల, డివిజన్ సాయి ప్రజావాణిలలో వచ్చే ఫిర్యాదులపై ఇకపై ప్రత్యేకంగా సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... పింఛన్లకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని, ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ చేయకుండా భౌతికంగా దరఖాస్తులు ఇచ్చినట్లయితే వెంటనే ఆన్లైన్ చేయించాలని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాలలో పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్ పంపిణీ చేయాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ఇద్దరు టైలర్లు, రెండు మిషన్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు దుస్తులు సరిపోనట్లయితే ఆల్టేషన్ చేయించి ఇవ్వాలని చెప్పారు.త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నివేదికలను సిపిఓ కు సమర్పించాలని, అంతేకాక జిల్లా నివేదికతో పాటు, నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించిన నివేదికను ప్రత్యేకంగా రూపొందించి సమర్పించాలని, ఆయా శాఖల అధికారులు ఎప్పటిలాగే వారి శాఖల ద్వారా చేసే ఏర్పాట్లను ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలని అన్నారు. జిల్లాలో రీసర్వే నిర్వహిస్తున్న గ్రామాలలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సంస్థలు, భూములు, ఆస్తులను డీమార్కు చేయించుకోవాలని, ఇది ఆయా శాఖల బాధ్యత అని అన్నారు.

సెప్టెంబర్ 1న దేవరకొండలో యు డి ఐ డి కేంద్రాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాత్రు నాయక్ ను ఆదేశించారు. ప్రముఖులు, వివిఐపి ల ద్వారా వచ్చే లేఖలు, అలాగే దరఖాస్తులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటిని పరిష్కరించాలని, పరిష్కరించిన విషయాన్ని సంబంధిత ప్రజాప్రతినిధితో పాటు, దరఖాస్తుదారులకు తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. కాగా ఈ సోమవారం జిల్లాస్థాయి ప్రజావాణిలో రెవెన్యూ శాఖ కు 44, ఇతర శాఖలకు 39 దరఖాస్తులు మొత్తం 83 దరఖాస్తులు వచ్చాయి.

ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వీస్ నుండి పదవి విరమణ పొందుతున్న జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## నాయకులను భయపెట్టాలనుకుంటే అది మీ భ్రమ మాత్రమే

### నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

### బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తల్లిని పరామర్శించిన కంచర్ల

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య)

బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నివాసం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి, ఇంట్లో ఉన్న వారి తల్లి ని తీవ్రంగా కొట్టి దౌర్జన్యం చేయడం పట్ల నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య వాదులంతా ముక్త కంఠంతో ఖండించవలసిన విషయమని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ లాంటివని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ లో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పరాకాష్టకు చేరుకున్నాయని వాటి ఫలితమే. ఓ మహిళపై దౌర్జన్యం చేయటమని తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయటం తగదన్నారు. నల్లగొండ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. 120 ఏళ్ల చరిత్ర అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఓ మహిళపై దౌర్జన్యం చేయడం అమానుషం అన్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం ? , ఇదేనా సోనియాగాంధీ నాయకత్వం ?, ఇదే నా మీ ప్రియాంక గాంధీ లీడర్ షిప్ ?, ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చెప్పవచ్చు, వాటి పరిష్కారాన్ని అడగవచ్చు. ఇలాంటి దౌర్జన్యకర పరిస్థితులు కల్పించి, నాయకులను భయపెట్టాలనుకుంటే అది మీ భ్రమ మాత్రమే. ఇది నైజాం ప్రభువులను ఎదిరించిన గడ్డ, దొరలకు, భూస్వాములకు ఎదురు నిలిచిన గడ్డ. చుక్క నెత్తురు పారకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన గడ్డ. ఇక్కడ మీ దౌర్జన్యాలు సాగవు. ప్రజలు తిరగబడితే మీ అడ్రస్ గల్లంతే. ఇకనైనా మీ దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతి కార్యక్రమాలు మానుకొని ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని వారి కొరకు ఉపయోగించండని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, అభిమాన్య శ్రీనివాస్,మారగొని గణేష్, చందు, వంశీ, కంకణాల వెంకటరెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 104
మంగళవారం 01 సెప్టెంబర్ 2026

# చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 15 వరకు పొడిగింపు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య )**

రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణను సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జారీచేసిన సర్కులర్ లో పేర్కొన్న ప్రకారం అన్ని వర్గాల ప్రజలు చేయూత పెన్షన్ కు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 15 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.

# జోగులాంబ అమ్మవారి సన్నిధిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ

### ప్రత్యేక పూజలు.. వేద పండితుల ఆశీర్వచనాలు

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ దర్శించుకున్నారు. సోమవారం అలంపూర్ చేరుకున్న వారు జోగులాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశాన్ని ఇచ్చారు. అలంపూర్ జోగులాంబ ఆలయం ప్రముఖ శక్తిపీఠాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పుణ్యక్షేత్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమని గతంలోనూ డీకే అరుణ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి..

### సెప్టెంబర్ 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి పని ఒత్తిడిని తగ్గించాలని, పై అధికారుల వేధింపులు ఆపాలని, పే స్కేల్ ప్రకటించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 3న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు తెలిపారు.

సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు పసియుద్దీన్, సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, వీరాంజనేయులు, విజయవర్ధన్ రాజు తదితరులు మాట్లాడారు.

వైద్య విభాగంలో పనిచేస్తున్న 1, 2 ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, అర్బన్ ఏఎన్ఎంలతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సెలవులు కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 3న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు షూ, టై, బెల్ట్ పంపిణీ..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

నవాబుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ, టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట సర్పంచ్ శ్రీమతి గీతారాణి సుధాకర్ చారి పాల్గొని విద్యార్థులకు వాటిని అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో సర్పంచ్ ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో సోమవారం టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో లేకష్ ఫౌండేషన్ సహకారంతో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ మేళాలో టాటా క్యాపిటల్, డిజిటైడ్, క్యూస్, ధ్రువవాహి, ఐ-ప్రాసెస్, ముత్తూట్ ఫైనాన్స్, ఆమ్ ధన్‌ఈ తదితర 10కుపైగా ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి.

ఉద్యోగ మేళాకు మొత్తం 253 మంది అభ్యర్థులు హాజరుకాగా, 53 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరో 98 మంది షార్ట్‌లిస్ట్ అయ్యారు. ఎంపికైన అభ్యర్థులను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం. మధుసూదన్ శర్మ అభినందించారు.

కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జైశ్రీదేవి, కిషోర్ కుమార్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు, టీఎస్‌కేసీ మెంటర్ పి.స్వరూప, లేకష్ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ యామిని కేశవ్, ప్లేస్‌మెంట్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ముదిరాజ్ భవనంలో అగ్ని ప్రమాదం

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ముదిరాజ్ సంఘం భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అజముని భీమయ్య ప్రస్తుతం సొంత ఇల్లు లేకపోవడంతో కుటుంబంతో కలిసి ముదిరాజ్ సంఘం భవనంలో నివాసం ఉంటున్నారు. మధ్యాహ్నం సమయంలో భవనంలో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో వంట సామగ్రితో పాటు బియ్యం, సుమారు రూ.2 లక్షల నగదు దగ్ధమైనట్లు బాధిత కుటుంబం తెలిపింది. మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే సర్పంచ్‌కు సమాచారం అందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 31( వార్త వేదిక సూర్య ) :**



కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలు, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 321 మంది లబ్ధిదారులను గుర్తించారని, ఇంకా 54 మంది లబ్ధిదారుల ఎంపిక పెండింగ్‌లో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికే ఇంకా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి, రెండు మూడు రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న 54 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎంపిక అనంతరం గెజిటెడ్ అధికారుల వెరిఫికేషన్, శాంక్షన్ ప్రక్రియను కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడతలో లబ్ధిదారులను గుర్తించి శాంక్షన్ చేయకుండా ఇళ్లను పెండింగ్‌లో ఉంచినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పొరపాటుగా నా3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి సంబంధిత ఎంపీడీవోలకు వివరాలు అందించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ లాగిన్‌లోని నా3 శీ నా1 వీశీసబశ్రీవ ద్వారా అర్హులైన వారి ప్రతిపాదనలను వారం రోజుల్లోగా జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడే పరిష్కరించాలని సూచించారు.

గెజిటెడ్ అధికారులు తమ శాఖకు సంబంధించిన విధి కాదనే కారణంతో వెరిఫికేషన్‌ను వాయిదా వేయరాదన్నారు. నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించే కార్యక్రమంలో మానవతా దృక్పథంతో పనిచేసి, వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం గ్రామీణాభివృద్ధి, సాగునీటి పారుదల, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, హౌసింగ్, పంచాయతీ రాజ్ - గ్రామీణాభివృద్ధి, టీజీఎస్‌ఆర్టీసీ,, ఐసీడీఎస్, దేవాదాయ, భూసేకరణ, రెవెన్యూ శాఖల పరిధిలోని అంశాలపై మంత్రి సమీక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, సాగునీరు, రహదారులు, తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని మంత్రి ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందిస్తాం

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్

### అర్హులైన ప్రతి ఒక్కరికి వారంలో అక్రిడేషన్స్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర నాయకులు చందు నాయక్, హాదేకార్ ఉమాశంకర్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డుల విషయమై జిల్లాలోని జర్నలిస్టులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు అక్రిడేషన్ కార్డుల ఆలస్యంపై కలెక్టర్ తో చర్చించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందకుండా ఫిర్యాదులు చేసి అడ్డుకుంటున్నారని వారి అర్హతకు గుర్తింపు ఇస్తూ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా నల్లమల ప్రాంతంలోని మన్ననూర్,దోమలపెంట సెంటర్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ప్రత్యేక సర్క్యులర్ ప్రకారం అక్రిడేషన్ కార్డులు అందించాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగుడైన ప్రసాద్ ఫోటో జర్నలిస్టుకు పెన్షన్ వస్తుందన్న ఫిర్యాదు తో అక్రిడేషన్ కార్డును రాకుండా అడ్డుకుంటున్నారని అతను సీనియర్ ఫోటోగ్రాఫర్ గా ఉన్న ఇతనికి అక్రిడేషన్ కార్డును జారీ చేయాలని కోరారు. అదేవిధంగా ఫ్రీ లాన్స్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (హెచ్ 143 )నాయకులు కలెక్టర్ దృష్టికి తెగ ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ వారం రోజుల్లో అందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో యూనియన్ నాయకులు అబ్దుల్లా ఖాన్, చందు నాయక్, శేఖరా చారి,ఖానాపురం ప్రదీప్, టీజేఏ యూనియన్ నాయకులు మహమ్మద్ దస్తగిరి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని మూడో విడతలో 300 మందికి పైగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందించగా వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని సూచించారు. వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ ప్రకటించడం పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అహ్మదుల్లా ఖాన్,బాలస్వామి, సత్యం, బాబు సాగర్, షేక్ ఫరీద్ అహ్మద్, షేక్ యాకుబ్ బావజీర్, మల్లిపెద్ది రమేష్, శేఖర్, సునిగిరి సురేష్, మహమ్మద్ సాదిక్, టీ ప్రదీప్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, ఫ్రీ లాన్స్ జర్నలిస్టు వనపట్ల సుబ్బయ్య లతోపాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు యూనియన్ నాయకులు ఫోటో ,వీడియో, డెస్క్, వివిధ ఉర్దూ దినపత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# గూరకొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**



దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించారు. కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.4 లక్షల ప్రొసీడింగ్స్‌ను సంబంధిత వర్గాలకు అందజేసి, నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తదుపరి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి బలమైన పునాది.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్..

### నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) పరిశీలించారు. నిర్మాణంలో భాగంగా పిల్లర్ల నిర్మాణం, కాంక్రీట్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే.. అనంతరం పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువులోగా పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి విద్యా వసతులతో పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఆధునిక బోధనా పరికరాలు, అంతర్జాతీయ స్థాయి సైన్స్ ల్యాబ్‌లు, ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా మైదానాలు, విశాలమైన డైనింగ్ హాల్, డార్మిటరీ తదితర అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

22 ఎకరాల్లో.. 2,720 మంది విద్యార్థులకు..

దేవరకద్ర నియోజకవర్గంలో పట్టణాలు, గ్రామాలకు దూరంగా పచ్చని ప్రకృతి మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో 22 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,720 మంది విద్యార్థులకు విద్య అందించేలా పాఠశాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, విద్య భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గొప్ప పెట్టుబడిగా భావించి అనేక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఇరిగేషన్ తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌తో పాటు తెలంగాణ మోడల్ స్కూళ్ల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల వద్ద తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

విద్యా రంగంలో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలను కల్పించడంతో పాటు, రాబోయే తరాల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట వాసులకు జాతీయ పురస్కారాలు..

### యోగ, రంగస్థలం, తబలా సేవలకు గుర్తింపు..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఆదివారం నిర్వహించిన త్యాగరాయ గాన సభలో నవాబుపేట మండలానికి చెందిన ఇద్దరికి జాతీయ పురస్కారాలు లభించాయి. నవాబుపేట మండలం మరికల్ గ్రామానికి చెందిన జి. పురుషోత్తం యోగ, రంగస్థలం, తబలా తదితర విభాగాల్లో విశేష సేవలు అందిస్తూ రాణిస్తున్నందుకు సినీ నటుడు, దర్శకుడు మాణిక్ చేతుల మీదుగా జాతీయ పురస్కార అవార్డును అందుకున్నారు. అలాగే నవాబుపేట మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వరప్ప యోగ మాస్టర్‌గా, సామాజిక సేవా కార్యక్రమాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి జాతీయ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలను పలువురు అభినందిస్తూ, వారి సేవలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.



# మహబూబ్‌నగర్

# సంచార జాతుల అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి చెన్నయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... సంచార, విముక్త జాతుల చరిత్రను, వారు ఎదుర్కొన్న సామాజిక పరిస్థితులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, గతంలో వివిధ కారణాలతో సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా వారి పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందించవచ్చన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. పథకాల ప్రయోజనాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. సంచార జాతుల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, సమాన గౌరవం లభించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. సంచార, విముక్త జాతుల సంక్షేమం కోసం అధికారులు, కుల సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, బీసీ సంఘాల ప్రతినిధులు, సంచార జాతుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజల నుంచి నేరుగా 64 వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆయా సమస్యల స్వభావం, సంబంధిత శాఖలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హత కలిగిన సమస్యలను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని,అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చెన్నయ్య, దేవ సహాయం, డీ.ఆర్.ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రూ.13.69 కోట్లతో అర్ ఆర్ సెంటర్‌లో అభివృద్ధి పనులు..

### నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

జడ్చర్ల అర్ ఆర్ సెంటర్‌లో రూ.13.69 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. వల్లూరు--ఉదండాపూర్ అంగన్వాడీ కేంద్రం, పశు వైద్యశాల, రెండు ఫంక్షన్ హాళ్లు, ఆరు కమ్యూనిటీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన వైద్యం, విద్య, మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాసితుల తరపున ప్రభుత్వంతో పోరాడి గతంలో రూ.6.50 లక్షలుగా ఉన్న అర్ ఆర్ ప్యాకేజీని రూ.18 లక్షలకు పెంచేలా కృషి చేశానన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.650 కోట్ల నిధులు నిర్వాసితుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు.

ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు అర్ ఆర్ సెంటర్‌ను అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్, పంపిణీ విషయంలో నిర్వాసితులు సమిష్టిగా నిర్ణయం తీసుకుంటే ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

నిర్వాసితుల సంక్షేమం, అర్ ఆర్ సెంటర్ అభివృద్ధి, ఉదండాపూర్ ప్రాజెక్టు పూర్తి చేయడం తన ప్రధాన ప్రాధాన్యతలని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# భూత్పూర్ సర్కిల్ కార్యాలయంలో ఐజీ వార్షిక తనిఖీ..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31 (వార్తా వేదిక సూర్య):**

వార్షిక తనిఖీల్లో భాగంగా మల్టీజోన్-×× ఐజీ షానవాజ్ ఖాసిం, ఐపీఎస్ సోమవారం భూత్పూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.

కేసు డైరీలు, క్రైమ్ రికార్డులు, కోర్టు కేసులు, వారెంట్లు, సీసీటీఎన్ఎస్ రికార్డులతో పాటు ఇతర పోలీసు రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరస్థులపై నిఘా, రౌడీషీటర్ల పర్యవేక్షణ, బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ, మహిళలు--బాలల భద్రత, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, దర్యాప్తులో నాణ్యతతో పాటు సాక్ష్యాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐజీ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.

తనిఖీలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, జిల్లాలోని ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పండగల వేళ కౌన్సిలర్ ప్రత్యేక చొరవతో సాయినగర్‌లో లైట్ల ఏర్పాటు



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** రానున్న బోనాలు వినాయక చవితి పండుగలను పురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు సాయినగర్ కాలనీలో కౌన్సిలర్ మెంట రమణ నగేష్ సోమవారం స్వయంగా పర్యటించి కాలనీవాసులను కలిసి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అవసరమైన ప్రాంతాలల్లో లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి లైట్లు ఏర్పాటు చేయించారు. వినాయక మండపం వద్ద అదనంగా మరో లైట్‌ను ఏర్పాటు చేయించారు.

అనంతరం కౌన్సిలర్ మెంట రమణ నగేష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ఒక ప్రజా ప్రతినిధి బాధ్యతగా . పండుగల సమయంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అడిగిన వెంటనే తమకు లైట్లు ఏర్పాటు చేయించినందుకు కాలనీవాసుల మహిళలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, షేక్ గౌస్, అన్నెపు భరతమ్మ, షేక్ జుబేదా, కొణతం లక్ష్మమ్మ, ఐషా సిద్ధిక, మహమ్మద్ అమీన్,చేపూరి హైమావతి తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా కోరారు.వన మహోత్సవం భాగంగా చేసిన సోమవారం మున్సిపల్ పరిధిలోని 1వ, వార్డులో ఇంటికో మొక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ వాతావరణం సమతుల్యత దెబ్బ తినకుండా చెట్లను సంరక్షించాలని మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, వార్డ్ ఆఫీసర్ గుర్రం సుప్రియ రెడ్డి, స్థానికులు యోగానందం, శివ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్.మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 31,వార్త వేదిక సూర్య :** భువనగిరి: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అనంతరం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన, కృషితో భువనగిరి పట్టణంలో 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గృహాలకు నిజమైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి పట్టాలు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఏవీ కిరణ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. భువనగిరి పట్టణంలో 444 ఇళ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. లబ్ధిదారులను పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఇళ్లను కేటాయించే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిర్మాణ పనుల్లో సుమారు 10 శాతం పనులు పూర్తికాకుండా నిలిచిపోయాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు పోరాటాలు, ఆందోళనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతగా కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించి గృహప్రవేశాలు నిర్వహించింది. దీంతో ఇళ్లను పొందిన లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు.పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కృషి చేసిన కేసీఆర్, పైళ్ల శేఖర్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం త్వరితగతిన ఇళ్లను కేటాయించి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు. పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. కౌన్సిలర్ నాగు. మాజీ కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్. మున్సిపల్ ఫోర్ లీడర్ చెన్న స్వాతి మహేష్. మాజీ కోచింగ్ సభ్యులు మాజీ కౌన్సిలర్. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల పక్షపాతి కామ్రేడ్ మల్లయ్య

**- ఘనంగా గాదెగాని మల్లయ్య 21వ వర్ధంతి**



**మోటకొండూరు, ఆగష్టు 31(వార్త వేధిక సూర్య):–** బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు కామ్రేడ్ గాదెగాని మల్లయ్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నల్ల ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన మల్లయ్య 21వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం తదితరులు మల్లయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉమ్మడి మోటకొండూరు గ్రామపంచాయతీలో రెడ్డిగట్టి శేషయ్య నాయకత్వంలో మల్లయ్య, రేగు సిద్దయ్య, కొల్లూరు ఇస్తారితో కలిసి సర్వే నంబర్ 950లో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. మల్లయ్య ఉమ్మడి యాదగిరిగుట్ట మండల కౌన్సిలర్‌గా పనిచేస్తూ మోటకొండూరు గ్రామంలో నిరుపేదల పక్షాన నిలిచారని అన్నారు. భూమి లేని వారికి సాగుభూమి దక్కేలా భూపోరాటంలో ముందున్నారని తెలిపారు. ఆరెగూడెంలో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న గుడి, బడి స్థలాలను కాపాడేందుకు ప్రజా పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శ్రీనివాసు, పశువుల నరసింహ, మారబోయిన నరేష్, గాదెగాని మల్లేష్, మారబోయిన హేమలేష్, జహంగీర్, రేగు యాదయ్య, కొండ భీమయ్య, బిస పాండు, పేరబోయిన రమేష్, జాంగిర్, గాదెగాని నరసింహులు, నల్ల యుద్ధవరెడ్డి, జివిలికపల్లి పాండు, గాదెగాని కరుణాకర్, బీరకాయల మధు, బీసా నరసయ్య, గాదెగాని కార్తీక్, రాజు, కొల్లూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్ అమలు చేయాలి

**- సెప్టెంబర్ 1న 'పెన్షన్ విద్రోహ దినం' విజయవంతం చేయాలి**

**- గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ**



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య:–** సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓపీఎస్ సాధన కోసం ఉద్యోగ జేఏసీ పిలుపునిచ్చిన సెప్టెంబర్ 1 'పెన్షన్ విద్రోహ దినం' కార్యక్రమాన్ని ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఎస్ అనే మహమ్మారి వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం వారి భవిష్యత్తు అంధకారంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చారని, కానీ రెండున్నరేళ్లు గడుస్తున్నా నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని గుర్తుచేశారు. ఉద్యోగులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓపీఎస్ సాధన కోసం కంకణబద్ధులై పోరాడాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల తన నిరంకుశ వైఖరిని విడనాడి, వారిని ప్రభుత్వంలో, ప్రజల్లో అంతర్భాగంగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. న్యాయమైన హక్కుల సాధన కోసం జేఏసీ ఇచ్చే పిలుపులకు స్పందించి ఉద్యమించినప్పుడే ఉద్యోగుల ఆర్థిక మూలాలు బలపడతాయని, తద్వారా కుటుంబ అవసరాలు తీరుతూ సమాజంలో గౌరవంగా జీవించేందుకు దోహదపడుతుందని బాలకృష్ణ స్పష్టం చేశారు.

# 10 ఏళ్ల నుంచి నా భూమి ప్రభుత్వ రికార్డులో లేదు

**- అంబటి సోమయ్య కొండగడప**



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** తాను 40 ఏళ్ల క్రితం మా గ్రామానికి చెందిన చిలుక సోమయ్య వద్ద సర్వే నెంబర్ 10/అ ...లో 20 గుంటల భూమిని కొనుగోలు చేశాను. పదేళ్ల క్రితం వరకు నా పేరిట ఉంది....ఆ తదుపరి మా గ్రామ పరిధిలోని ఎస్సీల భూమిలో ఈ భూమి నమోదు అయ్యింది..... నా భూమి పట్టా అయ్యి ఒరిజినల్ బుక్ ఉన్నప్పటికీ ప్రభుత్వ రికార్డులో మాత్రం ఈ భూమిని ఎస్సీలకు ఇళ్ల కేటాయింపు క్రింద ఏలా నమోదు అయ్యిందో అర్థం కావడం లేదు.... ఇప్పటికైనా అధికారులు స్పందించి నా 20 గుంటల భూమిని నా పేరిట ప్రభుత్వ రికార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినట్లు సోమయ్య తెలిపారు

## చెన్నైలో పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన పర్యటన

# పట్టణాభివృద్ధిపై కీలక అంశాలపై విస్తృత చర్చ



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 31, వార్త వేదిక సూర్య :** చెన్నై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆధ్వర్యంలోని గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలపై నిర్వహించిన అధ్యయన పర్యటనలో సంఘం చైర్మన్‌తో పాటు ఇతర గౌరవ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా చెన్నై మహానగర అభివృద్ధి ప్రాధికార సంస్థ, తమిళనాడు పట్టణ ఆవాస అభివృద్ధి మండలి, చెన్నై మెట్రో రైలు సంస్థ, గ్రేటర్ చెన్నై మహానగర పాలక సంస్థ, పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక కమిషనరేట్, పురపాలక పరిపాలన మరియు నీటి సరఫరా శాఖ, చెన్నై మహానగర నీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలితో పాటు పలు కీలక సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.సమావేశాల్లో పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి, అందుబాటు ధరల్లో గృహాల కల్పన, ప్రజా రవాణా వ్యవస్థ, తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థిరమైన, సమగ్ర పట్టణాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సంస్థల ప్రతినిధులతో అభిప్రాయాలను పంచుకున్నారు.భవిష్యత్ నగరాల అభివృద్ధిలో మౌలిక వసతులు, ప్రజా రవాణా, గృహ వసతి, నీటి నిర్వహణ వంటి రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ అధ్యయన పర్యటన ద్వారా గుర్తించారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు.. రాష్టానికి రియల్ హీరో రేవంత్ రెడ్డి



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని దాచారం సర్పంచ్ కర్నె జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం దాచారంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేశారని తద్వారా 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, పేద కుటుంబాలను వెలుగులో నింపే గృహ జ్యోతి,దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాప్ లో ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న సంక్షేమ పథకం ఓర్వలేక ముఖ్యమంత్రిని ఉద్దేశించి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని కిషోర్ కుమార్ మాట్లాడడం తగదని రేవంత్ ఎస్టేట్ బ్రోకర్ కాదు.. రాష్ట్రానికి రియల్ హీరో అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భీమనబోయిన అవిలయ్య,మాజీ ఉపసర్పంచ్ మంగపట్ల ధనమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూరారం నవీన్, వార్డు సభ్యులు విగ్నేశ్వరి సబిత కృష్ణ మహేందర్, జాల ప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 40 ఏళ్లుగా నిబద్దతో పనిచేసిన గట్టు వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి తంగళ్ళపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వెంకటేశ్వరరావు ఉద్యోగ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ అనంతరం తన శేషా జీవితంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి,5వ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ,ఏ ఏ పీసీ చైర్మన్ సిహెచ్ విజయలక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశం, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు ధర్మారపు వెంకటయ్య, మండల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, టిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చిన ఉపాధ్యాయుడికి సన్మానం



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ (స్సెర్ట్ ) ఆధ్వర్యంలో రూపొందించి ప్రచురించిన 8వ తరగతిలో ఇంగ్లీష్ వర్క్ బుక్ లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మేకల శశి కుమార్ కృషి అభినందనీయమని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శశి కుమార్ ను ఆ పాఠశాల అధ్యాపక బృందం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తరగతి వర్క్ బుక్ లో రాష్ట స్థాయిలో విశిష్టమైన చోటు తమ పాఠశాలకు ఎంతో గర్వకారమని పేర్కొన్నారు. భవిష్యత్ లో ఇలాంటి విజయాలు శశి కుమార్ మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, రవికుమార్, వెంకటాచారి, ఆనంద్ కుమార్, లింగయ్య, అశోక్ , వెంకటరమణ, కవిత, సప్న, విమలమ్మ, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలి



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న ధాన్యం బోనస్ క్వింటాకు 500 రూపాయలు పొందటానికి ఈనెల 10 వరకు వ్యవసాయ విస్తరణ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వరి సన్న ధాన్యం పండిస్తున్న రైతులు విత్తనం కొనుగోలు చేసిన డీలర్ వద్ద పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తో సంప్రదించి సన్నధాన్యం పేర్కొన్న బస్తాలను నమోదు చేసుకోవాలన్నారు. రైతు వద్ద ఉన్న ధాన్యాన్ని విత్తనంగా వాడితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించి అన్నదాన్యం వరి వేసినట్లు నమోదు చేసుకోవాలని కోరారు.



# యాదాద్రి భువనగిరి

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

**- వారి సేవలు యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం: ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్**



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 31, వార్త వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ రామకృష్ణ రెడ్డి, ఏఎస్ఐ వీరేశం పదవీ విరమణ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వారు అందించిన సేవలను అభినందించారు. విధి నిర్వహణలో వారు ప్రదర్శించిన అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం ప్రశంసనీయమని పేర్కొన్నారు.సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు, ప్రజలకు అంకితభావంతో సేవలందించిన రామకృష్ణ రెడ్డి, వీరేశంలకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. వారి అనుభవం, సేవా స్ఫూర్తి యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు."పదవికి విరామం మాత్రమే.. సేవా స్ఫూర్తికి కాదు. వారి సేవా వారసత్వం పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుంది" అని ఎస్పీ పేర్కొన్నారు.

## వలిగొండలో ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు



**వలిగొండ, ఆగస్టు 31 (వార్తావదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి బోనాల ఉత్సవాలను గౌడ కులస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో శివసత్తుల పూనకాలు, ఆడపడుచుల యువకుల నాట్యాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో తయారుచేసిన నైవేద్యం కుండలను పసుపు కుంకుమలతో అలంకరించుకొని తలపై బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకొని కంఠమహేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సంఘం సభ్యులు, గౌడ పెద్దలు ప్రజాప్రతినిధులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 8వతరగతి ఇంగ్లీష్ వర్క్ బుక్ రూపకల్పనలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు భాగస్వామ్యం

**- ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శశి కుమార్ కృషికి పలువురు హర్షం**



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ ( స్సెర్ట్) ఆధ్వర్యంలో రూపొందించి ప్రచురించిన 8వ తరగతి ఇంగ్లీష్ వర్క్ బుక్ లో యాదాద్రి జిల్లా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చోటు లభించింది. ఈ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మేకల శ్రీశశి కుమార్ వర్క్ బుక్ కంటెంట్ డెవలఫర్ గా ఎంపికై పాఠ్యాంశ రూపకల్పనలో తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన "తెలుగు ప్రభ ప్రతినిధి"తో మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి ఆత్మవిశ్వాసం అంతర్గత శక్తి అనే అంశాలను ప్రోత్సహించే విధంగా తాను రచించిన డిస్కవర్ ది ట్రెజర్ విత్ ఎన్ యూ అనే కవితను ఈ పాఠ్యాంశంలోని లోని 88వ, పేజీలో ప్రచురించారని తెలిపారు. ఈ కవితలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించుకోవాలని , సవాళ్లను ఎదుర్కొనాలని ఆత్మవిశ్వాసాన్ని, పెంపొదించుకోవాలని సూచించారు. 8వ వర్క్ బుక్ పాఠ్యాంశ రూపకల్పన చోటు దక్కించుకున్న ఉపాధ్యాయుడైన శశి కుమార్ ను పలువురు అభినందించారు.




# ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- 120 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించిన**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**భువనగిరి టౌన్ ఆగస్ట్ 31, వార్త వేదిక సూర్య :** భువనగిరి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సిద్ధంగా ఉన్న 120 ఇళ్లను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గృహాల్లో గృహప్రవేశం చేశారు.

సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరిమితం చేసిందని విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా గత ప్రభుత్వం కేవలం ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.భువనగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశామని, 1,600 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేశామని, కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల సమస్యలు తమకు తెలుసని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సాగునీరు, తాగునీరు, కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో సుమారు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. పార్టీ ఏదైనా ప్రజలందరూ తమకు సమానమేనని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని, పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సొంతింటి కల సాకారమవుతున్న లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. నిర్మించిన గృహాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్ధిదారులు నూతన గృహాలను సద్వినియోగం చేసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో అర్హతే ప్రామాణికంగా ఉంటుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్. మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్. వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ ప్రమోద్ కుమార్.హౌసింగ్ పీడీ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్.సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడిపై భువనగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 31, వార్త వేదిక సూర్య** భువనగిరి: ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంతరం నిర్వహించినట్లు పేర్కొంటున్న "శుద్ధీకరణ" కార్యక్రమాన్ని సమర్థించిన ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మహేంద్ర భట్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కావ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కాకునూరి మహేందర్ సోమవారం భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ అధికారికి ఈ ఫిర్యాదును అందజేశారు. సంబంధిత వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం, ఇతర వర్తించే చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా కాకునూరి మహేందర్ మాట్లాడుతూ దళితుల గౌరవం, రాజ్యాంగ హక్కులు, సామాజిక సమానత్వాన్ని పరిరక్షించేందుకు ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామలీలా మైదానంలో ఆగస్టు 8న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీనియర్ దళిత నాయకుడు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభలో పాల్గొన్నారని, అనంతరం ఆగస్టు 10న అదే ప్రదేశంలో "శుద్ధీకరణ" పేరుతో యజ్ఞం నిర్వహించడం దళితులను అవమానించే చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, దళితుల పట్ల వివక్షకు దారితీసే చర్యలను ప్రోత్సహించకూడదని మహేందర్ అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన, సమర్థించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ సభ్యుడు తంగెల్లపల్లి రవికుమార్, కౌన్సిలర్లు జాలిగాం విఘ్నేష్, తుమ్మటి పాండు, పాశం అమర్, కోఆప్షన్ సభ్యులు పల్లెర్ల యాదగిరి, సుజాయత్ అలీ కౌసర్, మాజీ కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, రాచమల్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అతహర్, కొల్లూరు రాజు, సామాల రవీందర్, బట్టు సందీప్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో అధిక ధరలను కట్టడి చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 31 ( వార్త వేదిక సూర్య):** జిల్లాలో ఆర్టీసీ బస్టాండ్ లలో నాసిరకం వస్తువులు అధిక ధరలకు అమ్ముతూ ప్రయాణికులను మోసం చేస్తున్నారని జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షులుపోచం సోమయ్య ఆరోపించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ లలో ప్యాకేజ్డ్ వాటర్ తినుబండారాలు వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. అధిక ధరలను అమ్ముతున్న వారిని ప్రశ్నిస్తే వారిని దూషిస్తున్నారని ఆర్టీసీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు బస్టాండ్ లలో ప్రయాణికులకు మంచినీటి వసతి కల్పించేటట్టు అధికారులను ఆదేశించాలని కోరారు ఆయన వెంట సీనియర్ వినియోగదారుల సంఘాల నాయకులు కడారి వెంకటేష్ ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**మోత్కూరు, ఆగస్టు 31 (వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకే నిరంతరం కృషి చేస్తామని మండల ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో బాలాజీ అన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని, సమస్యల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతిపత్రాలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేస్తారని తెలిపారు.. ఫిర్యాదుదారులు తాము అందజేసిన వినతిపత్రం ఏ దశలో ఉందో తెలుసుకునే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖ కు 09 మున్సిపల్ 02 ఆర్టీసీ డిపార్ట్మెంట్ 01 పంచాయతీరాజ్ శాఖ 01 చొప్పున మొత్తం ( 13 ) దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి చిప్పలపల్లి యాదగిరి, మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, పీహెచ్ సీ డాక్టర్ నిరోషా, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొత్తతాండా రహదారిని రికార్డుల్లో నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కు గుర్రాలదండి గ్రామస్తుల వినతి**



**యాదాద్రి భువనగిరి/ వార్తా వేదిక సూర్య:-** బీబీనగర్ మండలంలోని గుర్రాలదండి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రహదారిని ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 184లో కొత్తతాండా బీటీ రోడ్డు నుంచి మూసీ వాగు వరకు ఉన్న ఈ రహదారి కొత్తతాండా ప్రజలకు, రైతులకు ఎంతో కీలకమన్నారు. వ్యవసాయ పనులతో పాటు నిత్య రాకపోకలకు ఈ మార్గాన్నే వినియోగిస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రహదారికి సంబంధించిన సర్వే రికార్డులు, గ్రామపంచాయతీ తీర్మానం తదితర పత్రాలను పరిశీలించి, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ప్రజలకు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాలదండి సర్పంచ్ గోపినాయక్, మాజీ సర్పంచ్ లాలునాయక్, ఉపసర్పంచ్ శ్రీను, గ్రామ పెద్దలు కవి, భిక్ష, పంతు, దరవత్ గణేష్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**